క్లుప్తంగా

ట్రిపుల్ ఐటీలో సీటు



హరీశ

లోకేశ్వరం: మండలంలోని గడ్‌చాంద గ్రామానికి చెందిన లక్ష్మి–రాజేశ్వర్ దంపతుల కుమార్తె హరీశ ఇటీవల మహబూబ్‌నగర్‌లోని ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది. ఈమె తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. హరీశ గడ్‌చాంద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి పూర్తి చేసి 541 మార్కులు సాధించి పాఠశాల టాప్‌గా నిలిచారు. ఆమెను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.

తల్లి పేరిట మొక్కలు నాటాలి

ఖానాపూర్: ఏక్ పేడ్ మాకే నామ్ 2.0 కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరిట మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని మస్కాపూర్ జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం నరేందర్‌రావు అన్నారు. గతంలో పాఠశాలలో మొక్కలు నాటిన వారికి గురువారం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓవైసీనగర్‌లో వైద్యశిబిరం

భైంసాటౌన్: సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున గురువారం పట్టణంలోని ఓవైసీనగర్‌లో యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ ఫిర్దోస్ జబీన్ 62 మందికి వైద్యపరీక్షలు చేసి మందులు అందజేశారు. హెచ్ఈవో కలీమోద్దీన్, ఏఎన్‌ఎం విజయలక్ష్మి, శ్రీదేవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చెత్త పడేసిన వారికి జరిమానా

నిర్మల్‌టౌన్: పట్టణంలోని రోడ్లపై చెత్త పడేసిన వారికి గురువారం మున్సిపల్ అధికారులు జరిమానాలు విధించారు. మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ మాట్లాడుతూ రోడ్లపై చెత్త పడేయకుండా వ్యాపారులు, ప్రజలు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. రోడ్లపై వ్యాపార సముదాయాలను తొలగించాలని సూచించారు. టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ సాయికిరణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు దేవిదాస్, ప్రవీణ్ , సిబ్బంది పాల్గొన్నారు.

సర్కారు బడికి చేయూత

నిర్మల్: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా 'గిఫ్ట్ ఏ స్మైల్' లో భాగంగా నర్సాపూర్ (జి) మండల కేంద్రానికి చెందిన కటకం దత్తాత్రేయ ప్రభుత్వ పాఠశాలకు చేయూతనందించారు. మండలంలోని నందన్ గ్రామ ప్రాథమిక పాఠశాలకు గురువారం రూ.10 వేల విలువైన రెండు గ్రీన్ బోర్డులు, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. హెచ్‌ఎంలు పురుషోత్తం , సుజాత, నాయకులు అజయ్, జావిద్, మహేందర్, లింగం, నరేశ్ పాల్గొన్నారు.

'వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలివ్వాలి'

తానూరు(ముధోల్): వీఆర్‌ఏల స్థానంలో వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ గురువారం ముధోల్ తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్‌ఏల జేఏసీ ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీలతకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వీఆర్‌ఏ జేఏసీ నాయకులు మాట్లాడారు. గత ప్రభుత్వం వీఆర్‌ఏలకు పేస్కేలు, వారసులకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా తమకు న్యాయం చేయాలని కోరారు. నవీన్, ముత్యం, భూమన్న, పోతన్న తదితరులు ఉన్నారు.

పఠనాసక్తి పెంచాలి

లక్ష్మణచాంద: విద్యార్థుల్లో పఠనాసక్తి పెంచేలా చర్యలు తీసుకోవాలని ఎంఈవో అశోక్ వర్మ.. ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం మండలంలోని వడ్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు గ్రంథాలయాల నిర్వహణపై ఒకరోజు శిక్షణ ఏర్పాటు చేశారు. రిసోర్స్ పర్సన్లు సాయన్న, మోహన్, సీఆర్పీలు మహేందర్, సుధాకర్, పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

ఇళ్లు పూర్తి చేయించాలి

లోకేశ్వరం: గ్రామాల్లో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయించాలని ఎంపీడీవో వెంకటరమేశ్ అన్నారు. గురువారం లోకేశ్వరంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా చెత్తను సేకరించాలన్నారు. వర్షపు నీరు రోడ్లపై నిల్వకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీవో సోలమాన్‌రాజ్ ఉన్నారు.

వృద్ధురాలికి పోలీసుల బాసట

నిర్మల్‌రూరల్: వర్షంలో తడిసిన ఓ వృద్ధురాలికి సహాయం చేసి రూరల్ పోలీసులు మానవత్వం చాటుకున్నారు. మండలంలోని కొండాపూర్ వంతెన వద్ద పల్లపు ఎల్లమ్మ అనే (70)వృద్ధురాలు వర్షంలో తడిసి ఓ వాహనం కింద కూర్చొని సాయం కోసం ఎదురుచూస్తోంది. స్థానికులు గమనించి డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వగా నిర్మల్‌రూరల్ పోలీస్‌స్టేషన్ బ్లూకోల్ట్ సిబ్బంది అక్కడకు వచ్చి వృద్ధురాలిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఆమె కుటుంబసభ్యులకు సమాచారం అందించి భరోసా కల్పించారు.

నాటు కోళ్ల పెంపకంతో లాభాలు

- తక్కువ పెట్టుబడితో ఆదాయం
- ఆదర్శంగా చామన్‌పెల్లి యువకుడు



షెడ్డు వద్దనే కోడిని అమ్ముతున్న రమేశ్



చామన్‌పెల్లిలో పెరుగుతున్న నాటుకోళ్లు

లక్ష్మణచాంద: బాయిలర్, లేయర్ కోళ్ల కంటే నాటుకోడి మాంసం రుచికరంగా ఉంటుంది. పోషకాలు ఉండటంతో నాటు కోడిగుడ్లకూ డిమాండ్ ఎక్కువ ఉంటుంది. లక్ష్మణచాంద మండలంలోని చామన్‌పెల్లి గ్రామానికి చెందిన అయిట్ల రమేశ్ ఎనిమిది నెలలుగా నాటుకోళ్ల పెంపకం చేపట్టి ఆదాయం గడిస్తున్నాడు. ఎంచుకున్న రంగంపై ఆసక్తి, కష్టపడేతత్వం ఉంటే ఎందులోనైనా విజయం సాధించవచ్చని నిరూపిస్తున్నాడీ యువకుడు. దీనిపై ప్రత్యేక కథనం.

మండలంలో మొదటగా..

మండలంలోని చామన్‌పెల్లి గ్రామంలో తమ సొంత భూమిలో ఏర్పాటు చేసిన షెడ్డులో నాటుకోళ్ల ఫారమ్ ప్రారంభించాడు. కరీంనగర్ నుంచి సొనాలి రకంకు చెందిన నాటు కోడిపిల్లలను ఒక్కో పిల్లకు రూ.35 చొప్పున చెల్లించి 300 కోడిపిల్లలను రూ.10,500 వెచ్చించి కొనుగోలు చేశాడు. అక్కడ నుంచి ఫీడింగ్ (దాణా) 50 కిలోల బస్తా రూ.1600 కూడా తెప్పించాడు.

నాలుగు నెలల్లో అమ్మకం..

మెదటి బ్యాచ్‌లో 300 కోడిపిల్లలను నాలుగు నెలలు పెంచి ఒక్కొటి కేజీన్నర నుంచి రెండు కిలోల బరువు పెరిగాక విక్రయించినట్లు రమేశ్ చెప్పుకొచ్చాడు. నాలుగు నెలలకు దాణాబ్యాగులు 50 తెప్పించినట్లు వివరించాడు. కోడిపిల్లలకు రూ.10,500, దాణా ఖర్చు రూ.80వేలు, ఇతర ఖర్చులు మొత్తం ఒక బ్యాచ్ కోళ్ల పెంపకానికి రూ.1 లక్షా 5 వేల వరకు ఖర్చు చేసినట్లు పేర్కొన్నాడు.

ఫారమ్ వద్దే అమ్మకం..

మండలంలో మొదటి నాటుకోళ్ల ఫారమ్ కావడంతో.. వివిధ గ్రామాల ప్రజలు, చికెన్ సెంటర్ల నిర్వాహకులు సైతం తమ వద్ద నుంచి కొనుగోలు చేస్తున్నట్లు రమేశ్ పేర్కొన్నాడు. పుంజు కేజీ రూ.400, పెట్ట రూ.350కు విక్రయిస్తున్నట్లు తెలిపాడు. ఇలా 300 కోళ్లకు కనీసం ఒక్కో కోడికి రూ.550 లెక్కన(కేజీన్నర బరువు) అమ్మితే రూ.1,65,000 వచ్చినట్లు వివరించాడు. ఇందులో పెట్టుబడి పోనూ రూ.అరవై వేలు మిగిలినట్లు చెప్పుకొచ్చాడు. ఈఫారంతోపాటు రెండెకరాల్లో వ్యవసాయం కూడా చేస్తున్నట్లు తెలిపాడు.

బంధువుల ఇంటి వద్ద చూసి..

ఒకప్పుడు పల్లెల్లో ఇంటింటా నాటుకోళ్లను పెంచేవారు. కానీ ఆధునిక కాలంలో గ్రామాల్లో వీటి సంఖ్య తగ్గిపోగా అంతా బాయిలర్, లేయర్ కోళ్ల ఫారాలే దర్శనమిస్తున్నాయి. కాస్త ధర ఎక్కువైనా నాటుకోళ్లను తినేందుకే మాంసం ప్రి యులు ఆసక్తి కనబరుస్తుంటారు. మెట్‌పల్లిలోని తమ బంధువుల ఇంటికి వెళ్లినప్పుడు అక్కడున్న నా టుకోళ్ల ఫా రమ్ గమనించినట్లు పేర్కొన్నాడు. లాభాలు సాధించవచ్చనే ఉద్దేశంతో తమ గ్రామంలో ఫారమ్ ఏర్పాటు చేసినట్లు రమేశ్ వివరించాడు.

ఆదాయం బాగుంది.



మొదటి బ్యాచ్‌లో ఖర్చులు పోనూ రూ.60 వేలు మిగిలాయి. ప్రస్తుతం రెండోబ్యాచ్‌లో 400 కోళ్లను పెంచుతున్నా. తన ఫారమ్ వద్దకు వచ్చి కొనుగోలు చేస్తున్నారు. రవాణా భారం తప్పుతోంది. మండలంలో ఎక్కడా నాటు కోళ్ల ఫారమ్ లేకపోవడంతో నాకు ఆదాయం బాగుంది.

– రమేశ్, యజమాని, చామన్‌పెల్లి

కళాశాలకు పోస్టుల మంజూరుపై హర్షం



ఎమ్మెల్యే రామారావును కలిసిన అధ్యాపకులు

తానూరు(ముధోల్): ముధోల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎనిమిది అధ్యాపక పోస్టులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ తెలిపారు.. కళాశాలలో 200మందికి పైగా విద్యార్థుల సంఖ్య ఉండగా.. ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని ఇటీవల ముధోల్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డిని ఎమ్మెల్యే కలిశారు. ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ కార్యాలయంలో సైతం వినతిపత్రాలు సమర్పించారు. దీంతో ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించి అధ్యాపక పోస్టులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా ముధోల్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు భైంసాలోని తన నివాసంలో ఎమ్మెల్యే రామారావ్ పటేల్‌ను కలసి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ సర్పంచ్ చక్రధర్ పటేల్ ఉన్నారు.

సబ్‌స్టేషన్ల ఏర్పాటు వేగవంతం చేయండి

భైంసాటౌన్: నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాల్లో కొత్తగా మంజూరైన సబ్‌స్టేషన్ల ఏర్పాటు ప్రక్రియ వేగవంతం చేయాలని ఎమ్మెల్యే రామారావు పటేల్.. విద్యుత్‌శాఖ ఎస్ఈ సాలియా నాయక్‌కు సూచించారు. గురువారం పట్టణంలోని తన నివాసంలో ఎమ్మెల్యే.. ఎస్ఈతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలపై చర్చించారు. వర్షాల నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. భైంసా డీఈఈ శ్రీనివాస్ రెడ్డి, ఏడీఈ ఆదిత్య పటేల్ ఉన్నారు.

సత్తనపల్లి పీఏసీఎస్ అక్రమాలపై విచారణ



సొసైటీలో విచారణ చేస్తున్న జెడ్పీ సీఈవో గోవింద్, ఆడిట్ అధికారి విజయ

ఖానాపూర్: మండలంలోని సత్తనపల్లి ప్రా థ మిక వ్యవసాయ సహకారం సంఘం (పీఏ సీఎస్) అక్రమాలపై గురువారం విచారణ ప్రా రంభమైంది. సొసైటీలో రూ.2 కోట్ల మేర అక్రమాలు జరిగాయని పీఏసీఎస్ డైరెక్టర్లు బత్తుల నారాయణ, బలస్తు రాజన్న తదితరులు కలెక్టర్ అభిలాష అభినవ్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ సమగ్ర విచారణకు త్రీమెన్ కమిటీని నియమించారు. ఈ కమిటీలో జిల్లా ఆడిట్ అధికారి విజయ, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, జెడ్పీ సీఈవో గోవింద్ ఉన్నారు. గురువారం విజయ, గోవింద్ సత్తనపల్లి పీఏసీ ఎస్ కార్యాలయానికి వచ్చి విచారణ చేశారు. బత్తుల నారాయణ, బలస్తు రాజన్న నుంచి ఫిర్యాదు పత్రాలను తీసుకున్నారు. అనంతరం ప్రస్తుత సత్తనపల్లి చైర్మన్ అమంద శ్రీనివాస్‌తోపాటు సీఈవో నబీలను వేర్వేరుగా విచారించారు. తదుపరి విచారణకు కమిటీ సభ్యుల మంతా వస్తామని అధికారులు పేర్కొన్నారు. పూర్తయ్యాక నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని పేర్కొన్నారు.

'చైర్మన్, సీఈవో కుమ్మక్కయ్యారు'..

ఈసందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ సీఈవో, చైర్మన్ కుమ్మక్కై అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఆడిటర్లు రాసిన రికవరీల ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డి మాండ్ చేశారు. ఒత్తిళ్లకు తలొగ్గకుండా అధికారులు స మగ్ర విచారణ చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. లేకపోతే రాష్ట్రస్థాయిలో ఫిర్యాదు చేయడంతోపాటు న్యాయ పోరాటానికి వెనుకాడమని హెచ్చరించారు.

ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

తానూరు: ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలకు పదోన్నతులు కల్పించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు భూమన్నయాదవ్ అన్నారు. గురువారం మండలంలోని ఎల్వి జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పీఆర్‌సీ అమలు చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ తరహాలో ప్రత్యేక యాక్ట్ రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

పెంబి: తమ సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గురువారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు లక్ష్మణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఇందులో యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు అంకం గంగాధర్, ఎస్సీ ఎస్టీయూ ఉపాధ్యక్షుడు రవీందర్, బాలకృష్ణ, వసంతదేవి ఉన్నారు.

కుంటాల: ఉపాధ్యాయ, ఉద్యోగుల పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం కుంటాలలో ఉపాధ్యాయులు తహసీల్దార్ కమల్ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ధర్మాజీ చందనే, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్ర నాగాకాంత్, యూటీఎఫ్ సభ్యుడు లక్ష్మణ్, రమేశ్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు భీమ భూపతి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

కడెం ప్రాజెక్ట్ గేటు ఎత్తివేత

కడెం: కడెం ప్రాజెక్టుకు గురువారం రాత్రి 4121 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లో రావడంతో అప్రమత్తమైన ప్రాజెక్ట్ అధికారులు ఒక వరద గేటు ఎత్తి.. అంతే నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్ట్‌లో ప్రస్తుతం 695.350 అడుగుల నీరుంది.

కొత్త రేషన్ కార్డులు మంజూరు

కుంటాల: మండలంలోని 15 గ్రామపంచాయతీలకు 775 కొత్త రేషన్ కార్డులు మంజూరైనట్లు తహసీల్దార్ కమల్‌సింగ్ తెలిపారు. అనుమతులు రాగానే లబ్ధిదారులకు అందజేస్తామని పేర్కొన్నారు.

ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు

లక్ష్మణచాంద: తమ గ్రామంలో కబ్జా చేస్తున్న ప్రభుత్వ భూమిని కాపాడుకునేందుకు మండలంలోని వడ్యాల్ గ్రామస్తులు గురువారం స్వచ్ఛందంగా ముందుకు కదిలారు. పలువురు ముందుకొచ్చి ప్రభుత్వ భూములకు హద్దులు ఏర్పాటు చేశారు.

మొక్కలు నాటిన అధికారులు

కుంటాల:మండలంలోని ఓలా గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా వెయ్యి ఈత మొక్కలు నాటించారు. నిర్మల్ ఎక్సైజ్ ఎస్సై అభిశేఖర్, సిబ్బంది వెంకటేశ్, ఇర్ఫాన్, గౌడ సంఘం సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, శరత్‌గౌడ్, రాజుగౌడ్ ఉన్నారు.

పొదుపు అలవాటు చేసుకోవాలి

సోన్: విద్యార్థులు పొదుపు అలవాటు చేసుకోవాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్‌గోపాల్ అన్నారు. గురువారం మండలంలోని సిద్ధిలకుంట ఉన్నత పాఠశాలలో ఆర్థిక అక్షరాస్యత, బాలశక్తిపై అవగాహన కల్పించారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం హరీశ్ రెడ్డి, పవన్, యోగేశ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'టెండర్లు రద్దు చేయాలి'

నిర్మల్‌టౌన్: భైంసా, నర్సాపూర్ ఆసుపత్రిలో నిర్వహించిన డైట్ టెండర్ ప్రక్రియపై ఉన్నత స్థాయి విచారణకు అధికారులు ఆదేశించా లని మాల మహానాడు భైంసా పట్టణ అధ్యక్షుడు దళిత్ నంద్ డిమాండ్ చేశారు. గురువా రం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. ఆరోగ్యశాఖలో ఔ ట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తూ టెండర్లను ప్రభావితం చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుత టెండర్లను రద్దు చేయాలని ఆయన కోరారు. ఉపాధ్యక్షుడు రాహుల్, మాజీ కౌన్సిలర్ ఓం హసడే ఉన్నారు.

ఇన్‌చార్జి ఎంఈవోగా మహేందర్

సారంగాపూర్: సారంగాపూర్ ఇన్‌చార్జి ఎంఈవోగా మలక్‌చించోలి గ్రామ జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం మహేందర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈరోజు


పెన్షనర్ల సమావేశం

నిర్మల్‌చైన్‌గేట్: రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగు ల సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం శుక్రవా రం నిర్మల్‌లోని పెన్షనర్ సంఘ భవనంలో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఎంసీ లింగన్న ఒక ప్రకటనలో తెలిపారు. ముధోల్, భైంసా, ఖానాపూర్, నిర్మల్ యూనిట్ల కార్యవర్గ సభ్యులందరూ ఉదయం 11 గంటలకు హాజరుకావాలని సూచించారు. హెల్ప్ ఏజ్ ఇండియా ఆధ్వర్యంలో వృద్ధుల సంరక్షణ చట్టం, సైబర్ నేరాలు, సీనియర్ సిటిజన్స్, పెన్షన్లకు సంబంధించి అంశాలపై అవగాహన కల్పిస్తారని వివరించారు.

వడ్యాల్ రైతువేదికలో..

లక్ష్మణచాంద: మండలంలోని వడ్యాల్ రైతువేదికలో శుక్రవారం సమావేశం నిర్వహించనున్నట్లు ఏ వో వసంత్‌రావు తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు నిర్వహించే సమావేశానికి క్లస్టర్ పరిధి కనకాపూర్, వడ్యాల్, రాచాపూర్, పొట్టపల్లి(కే) గ్రామాల రైతులు తరలిరావాలని కో రారు. ఆయిల్‌పామ్ సాగు, ప్రభుత్వం అందించే స బ్సిడీల గురించి వివరిస్తామని పేర్కొన్నారు. సాగుకు ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అమ్మవారిని దర్శించుకున్న అవదేశానంద్



పూజలు చేస్తున్న మహరాజ్

బాసర: మండలకేంద్రంలోని జ్ఞాన సరస్వతీదేవి అమ్మవారిని గురువారం స్వామి అవదేశానంద్ గిరిజీ మహరాజ్ దర్శించుకున్నారు. నిజామాబాద్‌లో వారం రోజుల పాటు కొనసాగిన శ్రీమద్ భాగవత్ కథలో భాగంగా గిరిజీ మహరాజ్ బాసర వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. వీరికి అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం తీర్థ ప్రసాదం అందజేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, బాసర మాజీ సర్పంచ్ సతీశ్వర్ రావు, పవన్‌కుమార్ సుశీల్ కుమార్ కెడియా, సుశీల్ బెరివాల్, మహేంద్ర తదితరులు భక్తులు ఉన్నారు.

వెనుకబడ్డ విద్యార్థులపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న డీఈవో రామారావు

సారంగాపూర్: చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఈవో రామారావు.. ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం మండలంలోని బీరవెల్లి ఉన్నత పాఠశాలను డీఈవో తనిఖీ చేసి మాట్లాడారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. బడి బయట ఉన్న విద్యార్థులను గుర్తించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. బడిబాట అనంతరం బడిలో చేరిన విద్యార్థులతో వారి తల్లిదండ్రుల ముందు ప్రదర్శన ఇప్పించాలని సూచించారు. ఇన్‌చార్జి ఎంఈఓ మహేందర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

వీధి వ్యాపారులు సహకరించాలి

నిర్మల్‌టౌన్: ప్రజలకు, ట్రాఫిక్‌కు ఇబ్బంది కల్గకుండా పట్టణంలో రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు ఏర్పాటు చేసుకున్న పండ్ల వ్యాపారులు, వీధి వ్యాపారులు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ గురువారం ప్రకటనలో కోరారు. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదేశాల మేరకు పట్టణంలోని ధర్మసాగర్ చెరువు నుంచి మంచిర్యాల్ చౌరస్తా వరకు ఉన్న వీధి వ్యాపారులతో సమావేశం నిర్వహించామన్నారు. వీధి వ్యాపారులను పాత తహసీల్దార్ కార్యాలయానికి తరలించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

స్థానిక బస్‌డిపో, ఈద్‌గాం వద్ద చేపల వ్యాపారులను కొత్తగా నిర్మించిన చేపల మార్కెట్‌కు తరలించాలని సిబ్బందికి సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రోడ్డుపై ప్రమాద సూచికలు ఏర్పాటు

సాక్షి ఎఫెక్ట్..



వంతెన వద్ద ఏర్పాటు చేసిన సూచికలు

భైంసాటౌన్: భైంసా–బాసర మార్గంలో నిర్మిస్తున్న 161బీబీ హైవే పనుల్లో నిర్లక్ష్యం కారణంగా ఇటీవల ఓ వ్యక్తి మృతి చెంది న విషయమై 'ప్రాణాలు పో తున్నా.. పట్టదా'అనే శీర్షికన ఈ నెల 22న 'సాక్షి'లో ప్రచురితమై న కథనానికి అధికారులు స్పందించారు. ప్రమాదకరంగా ఉన్న మండలంలోని దే గాం వంతెన వద్ద వాహనదారులు అప్రమత్తమయ్యేలా ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేశా రు.

ప్రాణం నిలిచేది..

సంబంధిత అధికారులు ముందుగానే పనులు పర్యవేక్షించి ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ఉంటే ఓ వ్యక్తి ప్రాణం నిలిచేదని పలువురు అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా సకాలంలో రోడ్డు పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

పారిశుద్ధ్య పనులు నిర్లక్ష్యం చేయొద్దు

- డీపీవో శ్రీనివాస్



కార్మికులను ఆదేశిస్తున్న డీపీవో శ్రీనివాస్

నిర్మల్: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని డీపీవో శ్రీనివాస్ అన్నారు. నర్సాపూర్(జి) మండల కేంద్రంలో గురువారం ఆయన పర్యటించారు. సీజనల్ పారిశుద్ధ్య పనులు నిర్లక్ష్యం చేయకుండా ప్రతీ మంగళ, శుక్రవారాల్లో డ్రైడే నిర్వహించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. అనంతరం 30 పడకల ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి వైద్యులతో మాట్లాడారు. రోగులకు సరైన వైద్యం అందించాలని, సరిపడా మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంపీవో తిరుపతిరెడ్డి, కార్యదర్శి రాథోడ్ కైలాస్ పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత పాటించాలి

తానూరు: ప్రజలు తప్పనిసరిగా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీడీవో నసీరొద్దీన్ అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రజలకు క్లోరినేషన్ నీటిని అందించాలన్నారు. ఖాళీస్థలాలు, పాఠశాల ఆవరణ, రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పనులు సత్వరం పూర్తి చేయాలని పేర్కొన్నారు.

సాగుపై అవగాహన కల్పించాలి

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉద్యాన, పట్టు పరిశ్రమలశాఖ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఉద్యానశాఖ అధికారి జావిద్‌పాషా మాట్లాడారు. ఉల్లి పంటలో సస్యరక్షణ చర్యలు, ఆయిల్‌పాం రైతులకు అందించే రాయితీని గ్రామాల్లో వివరించాలని పేర్కొన్నారు. ఈజీఎస్ ఏపీవో శివలింగయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ జన్మదిన వేడుకలు



భైంసాలో కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు



నిర్మల్‌లోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం వద్ద..

బాసర: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను బాసరలో నిర్వహించారు. ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పడకండి రమాదేవి, నాయకుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో పూజలు చేశారు. రామారావు, కోర్వ శ్యామ్, బెజ్జంకి లస్మారెడ్డి, మహేశ్, గంగాభూషణ్ పాల్గొన్నారు.

కడెం: కడెం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రఫీక్, శ్యాంసుందర్, ముబారక్, గంగన్న, నర్సయ్య, హసీబ్, రామగౌడ్ ఉన్నారు.

కుంటాల: మండలంలోని లింబా(బి) ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ రమాదేవి కేక్ కట్ చేసి విద్యార్థులకు బ్యాగులు, పండ్లు పంపిణీ చేశారు. మండల కన్వీనర్ పడకంటి దత్తాద్రి, దశరథ్, దాసరి కిషన్, బొంతల పోశెట్టి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

భైంసాటౌన్: పట్టణంలో బీఆర్‌ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త రమాదేవి నివాసం వద్ద ఆపార్టీ నాయకులు కేక్ కట్ చేశారు. స్థానిక భవిత కేంద్రంలో దివ్యాంగులైన విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు ఏరియాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీచేశారు.

దస్తురాబాద్: మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేసి మొక్కలు నాటారు. బీఆర్‌ఎస్ నాయకులు బొమ్మెన గోపి, సుధాకర్, శంకర్, అజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పెంబి: మండలకేంద్రంలోని శ్రీహరిహర దేవస్థానంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, గోవింద్, విలాస్, మల్లేశ్, శంకర్ పూజలు చేశారు.

తానూరు: మండలకేంద్రంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు కేక్ కట్ చేశారు. పిప్పర కృష్ణ, తాడేవార్ విఠల్, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

సోన్: మండలంలోని న్యూవెల్మల్ గ్రామంలో కేక్ కట్ చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు దావ మల్లయ్య, వెంకయ్యగారి సాయిరెడ్డి, లక్ష్మణ్, గణేశ్, బండారి నర్సయ్య, ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని కొండాపూర్ వద్ద బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. అనంతరం ప్రసూతి ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ అందించారు. బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు మారుగొండ రాము, జాగృతి జిల్లా అధ్యక్షుడు లక్ష్మణచారి, ముత్యంరెడ్డి, చిన్నారెడ్డి, రిజ్వాన్‌ఖాన్ ఉన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రితోపాటు మండలంలోని రాజురా జెడ్పీహెచ్‌ఎస్‌లో బీఆర్‌ఎస్ నాయకులు పండ్లను పంపిణీ చేశారు. అంతకుముందు స్థానిక చౌరస్తాలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. రాజగంగన్న, రాజు, శ్రీనివాస్, గజేందర్, రాజన్న, సరోజ, ప్రణీత్, లింగన్న, షాకీర్, ధర్మరాజు తదితరులు ఉన్నారు.